# నీలాటి రేవు

రచన : శ్రీ మారేమండ శ్రీనివాసరావు

గతంలో గడచిన సంఘటనలను, ఆయా రోజుల్ని ఆలకించి అనుసంధాన పరచుకోవాలనే కోర్కె నీలో కలిగితే నా నీలాటి రేవు మెట్టుమీద కూర్చుని అలలతో జలజలా ప్రవహించే సెలయేటి పలుకులను నీ చెవిని ఒకింత ఒగ్గు.

ఆశ్వీయుజమాస ఆరంభపు రోజులవి. ఏరు వరదలతో పురకలేస్తూ ప్రవహిస్తున్నది. నా నాల్గు మెట్లు మాత్రము జలాల పుపరి భాగంనుండి నింగి వైపునకు తొంగి చూస్తున్నవి. మావి కొమ్మల ఛాయలలో దట్టముగ పెరిగిన తుంగ మొక్కలతో పున్న పల్లపు ప్రాంతాలకు నీడ నెమ్మదిగా ప్రాకుతున్నది. అచటనే నది వంపున మూడు పురాతనపు ఎత్తైన యిటుకకుప్పలు నీటిచే చుట్టబడి యున్నాయి. చేపలు పట్టు పడవలు ఒడ్డున మామిడిచెట్ల మొదళ్ళకు లంగరువేయబడి యున్నవి. నీరు నిండుగా ప్రవహిస్తున్నది. ఇసుక తిన్నెలపైనున్న పొడుగాటి రెల్లు ఆకులు అరుణారుణ సూర్యకిరణాలతోపాటు కొంచెము తల ఎత్తినవి. తెల్లటి రెల్లు పూలు యిప్పుడిప్పుడే వికసిస్తున్నాయి.

చిన్న చిన్న పడవలు మిలమిలా మెరిసే నదీ జలాలపై తమ తెరచాపలతో అల్లల్లన గాలికి తలొగ్గుతూ ముందునకు సాగుతున్నాయి. బ్రాహ్మణుడు తన పూజా పాత్రలతో స్నానమాడడానికి విచ్చేశాడు. బిందెలు పట్టుకుని యింతులు నీరాన్ని తీసుకెళ్ళడానికి చేరుకున్నారు. కుసుమ కూడ నీలాటిరేవుకు వచ్చే సమయమిదేనని నాకు బాగా తెలుసు.

కాని ఆరోజు వుదయాన ఆమె అచ్చటకు రాలేదు. భువన, స్వర్ణలు ఘట్టము వద్ద కలసి యెందుకో పిలపించారు ? తమ పొలిమేరకు అతిదూరమై, క్రొత్తమనుష్యులతో, క్రొత్త గృహాలతో, క్రొత్త రాస్తాలతో పున్న అత్తవారింటికి తమస్నేహితురాల్ని పంపారని వారు చెప్పుకున్నారు. బహుశః అందుకనే వారు కంట తడి పెట్టారు అనుకుంటాను.

అనతి కాలంలోనే నా మనో నేత్రానికి ఆమె రూపం మసక పడిపోయింది. ఒక సంవత్సరం గడచింది ఘట్టాని కొచ్చే ఆడవారు కుసుమనుగూర్చి అప్పుడప్పుడు మాత్రమే మాట్లాడు కుంటున్నారు. ఒక నాటి సాయంత్రం మటుకు నా కు బహు కాలపరిచయమున్న పాదస్పర్శ కలగడంచే నేను పులికి పడ్డాను. ఆ ! ఆ పాదద్వయం ఇప్పుడు అందెలతో చిందు లాడడంతో, వాటిలోని గూఢమైయున్న పూర్వపు మధుర సంగీతం నమసిపోయింది.

కుసుమ వితంతువయిపోయింది. ఆమె దూరాన పనిచేస్తున్న భర్తను ఒకటి రెండు పర్యాయములు మాత్రం కలిసికొన గలిగిందని వారు చెప్పారు. అతని మృత్యువార్త ఒక లేఖ మూలంగా మాత్రం ఆమెకు తెలిసింది. ఎనిమిది వత్సరాల విధవ ఆమె. స్త్రీకి పవిత్రమైన యెఱ్ఱని కుంకుమ రేఖ ఆమె చిన్నఫాలాన్నుండి తుడిచివేయబడ్డది. కంకణాలు తొలగించి శూన్య హస్తాలతో గంగానది ప్రక్కనేవున్న తన పాతనివాసానికి పయనమై వచ్చింది. కాని ఆమె అక్కడ తన పాతస్నేహితురాండ్రను కొందరను మాత్రం చూడగల్గింది. వారితో భువన, స్వర్ణ మరి అమలకు వివాహాలయి అత్తవారిండ్లకు కదలిపోయారు. ఇక మిగిలియున్నది శరత. ఆమెకు కూడ శీతాకాలంలో వివాహం చేసే సన్నాహాలు సాగుతున్నాయని తెలిసింది.

వర్షజలాల సమృద్ధిచే గంగానది పరిపూర్ణ పయోదధి అయినట్లు కుసుమ కూడ దిన దిన ప్రవర్ధమానమై యౌవనాన్ని అందుకుంది. కాని ఆమె మసక మొద్దు వస్త్రం, విచార వదనం, శాంతియుతమైన ప్రవర్తన ఆమె యౌవనాన్ని మరుగు పరచాయి. యౌవనాన్ని మగవారి చూపుల నుంచి మంచుపొగలో దాచియుంచినట్లు దాచినై, పదివత్సరాలు అట్లే గడచి పోయినాయి. కాని కుసుమ నవయౌవనయైందని ఎవరూ గుర్తించనేలేదు; పట్టించుకొనూలేదు.

ఒకనాటి ఉదయం. బహుశః సెప్టెంబరు తరువాత ననుకుంటాను. ఒక పొడగరి, అందమై యువకుడైన సన్యాసి, ఎచ్చటినుండి వస్తున్నాడో మాత్రము నాకు తెలియదు కాని నా ముందున్న శివాలయంలో విడిది చేశాడు. పల్లెలోని ప్రతి మూల అతని రాక అందరకు తెలిసింది. ఆడవాళ్ళందరు పనులు కట్టిపెట్టి ఆ పవిత్రమూర్తికి మ్రొక్కడానికి దేవాలయ ప్రాంగణంలో గుమి కూడారు.

రోజు రోజుకు జనం అధికమవుతున్నారు. ఆడవారి మధ్య ఆ సన్యాసి ప్రతిభ అతిత్వరితంగా పాకిపోయింది. అతడును ఒకరోజున భాగవతం, మరునాడు భగవద్గీత, మరియొకనాడు యింకొక భక్తి కావ్యాన్ని ఆ దేవాలంలో గానం చేయ సాగాడు. కొందరు సలహాకోసం, యింకొందరు మంత్రోపదేశం కోసం, మరి కొందరు ఓషధికోసం అపేక్షించడం ప్రారంభించారు.

ఇట్లే పెక్కు మాసాలు మరలిపోయినై. ఏప్రియల్ నెలలో చంద్రగ్రహం సమయాన పవిత్ర గంగానదీ జలాలలో స్నానమాడడానికి పెక్కుమంది విచ్చేసారు. మఱ్ఱిచెట్టు క్రింద సంత కూడ యేర్పాటు చేయబడ్డది. చాలమంది యాత్రికులు స్వామిని దర్శించడానికి వెళ్ళారు. అందరిలో ఒక గుంపు కుసుమ వివాహమైన పల్లె నుండి వచ్చారు.

అది సుప్రభాతము. నా మెట్లపై కూర్చుని సన్యాసి తులసిమాలను త్రిప్పుతూ

జపంచేసుకుంటున్నాడు. ఇంతలో అక్కడ కొచ్చిన యాత్రికులలో ఆడవారు కొందరు ఒకరితో నొకరు మాట్లాడుతున్నారు. "అరే! సందేహమెందుకే? అతడు మన కుసుమ మొగుడేనే!" మరియొకటి తన మునువేళ్ళతో ముసుగు సవరించుకొని" వున్నేయ్! అవునే! మన వూళ్ళో ఛటర్జీగారి చిన్నవాడులే!" అంది. మూడూ ఆమె ఇట్లా అంది. "ఆహా! ఆ ముక్కూ. ఆ కన్నూ! ఆ వాలకం అంతా అతడేనే!" ఇంతలో ఇంకొక యువతి సన్యాసి వంక కూడా చూడకుండా నదీ జలాలను బుంగతో కదిలిస్తూ ఒక నిట్టూర్పు విడచి యిట్లా అంది "అయ్యో రామ! ఆ కుర్రవాడు యింకెక్కడే! అతడింకా తిరిగి రావడమా? అమ్మాయి! ఇంతకు కుసుమ దురదృష్టవంతురాలు."

ఇంకొక ఆమె ఇట్లా అడ్డు చెప్పింది. అతనికంత గడ్డ మెక్కడిది! మరి ఇంకొకతె "అతడు అంత బక్కపలచగ వుండడే! కనీసం యెత్తుకూడా వుండేవాడు కాదు! ఆ ప్రశ్నకు సమాధానం అక్కడే అట్లే ఆగిపోయింది. పొలిమేరలు కూడ దాటలేదు.

అది సాయంసమయం. రాలే సుధాకరుడు ఆకాశంలో అందంగా ప్రకాశిస్తున్నాడు. కుసుమ నీటికి కొద్దిగా పైనున్న మెట్లపై కూర్చుని తన ఛాయను నాపైన పరచింది.

ఆ సమయాన ఘట్టమువద్ద మరియెవ్వరు లేరు. ఈల కోళ్ళు కిచ కిచ శబ్దం చేస్తున్నయ్ నా దగ్గరలో. దేవాలయం జే గంటలు, కంచు గంటల సందడి సమసిపోయింది. నిశ్చలమైన నీటిలోని వలయాల్లా చివరి గంట నాదతరంగాలు మెల్లమెల్లగా వ్యాపించి తగ్గుతూ వున్నయ్. నల్లటి నదీ జలంలో తెల్లటి చందమామ ప్రతిబింబిస్తూన్నాడు. నది ఒడ్డుపైన, శిథిల గృహాల వద్ద, దేవాలయ ముఖద్వారం వద్ద, చెఱువు ప్రక్కన, మట్టిచెట్ల తోపున నీడలు వింత వింత ఆకృతులతో అలముకొని వున్నది. కబోది పక్షులు తంతినీ తరుశాఖలకు వ్రేలాడుతున్నాయి. ఇళ్లకు అనతి దూరంలో నక్కల కూజితాలు పిక్కటిల్లి మరల ఒక్కుమ్మడిగా కిక్కురుమని నిశ్శబ్దంలో కలసిపోయినయ్.

సన్యాసి మెల్లగా దేవాలయ ప్రాంగణం నుంచి బయటకు వచ్చాడు. ఘట్టపు మెట్టును దిగుతుండగా అతనికి ఒక స్త్రీ వంటరిగా కూర్చునినట్లు, వెళ్ళుటకు ఆయత్తం అవుతున్నట్లు కనుపించింది. కుసుమ కూడ అలికిడి విని వెనక్కు తిరిగి చూచింది. వెనకకు తిరిగి చూడడంలో ముఖానున్న ముసుగు తొలగింది. ఆమె చూస్తుండగానే చంద్రుని చల్లని కిరణం ఆమె ఫాలాన్ని స్పర్శించింది.

వారిరువురి తలలమీద గుడ్లగూబ కూస్తూపోయింది. ఈః కూతకు కుసుమ ఉలికిపడి స్వస్థతను పొంది ముసుగును మరల సవరించుకుంది. సన్యాసి పాదాలకు ప్రణతులర్పించింది.

ఆమెకు ఆశీస్సు లొసగుతూ 'నీ పేరవ'ని అడిగా డాతడు

'నన్ను కుసుమ్ అంటారు' అని సమాధాన మిచ్చింది ఆమె.

ఆరాత్రి మరేవిధమైన మాట మాట్లాడలేదు. కుసుమ నెమ్మదిగా చేరువనే వున్న తన గృహాన్ని చేరుకుంది. కాని సన్యాసి మాత్రం నా మెట్లపైనే ఆ రాత్రి చాల కాలం అట్లే కూర్చుండి పోయాడు. చివరకు హిమకరుడు తూర్పు దిక్పతినుండి పడమరకు వెడలి పోయాడు. వెనుకనున్న తన నీడ ముందునకు పడగానే సన్యాసి లేచి దేవళమున ప్రవేశించాడు.

ఆనాటి నుండి కుసుమ ప్రతి దినమూ అతని పాదాలకు మ్రొక్కడానికి అక్కడకు వచ్చేది. పవిత్ర గ్రంథాల లోని విషయాలకు అతడు వ్యాఖ్యానించేటప్పుడు కుసుమ ఒక ప్రక్కన నిలుచుని వింటూండేది. ప్రాతః కాలపు పూజ పూర్తి అయిన పిమ్మట ఆమెను పిలచి మత సంబంధమైన విషయాలను బోధించేవాడు. ఆమెకది అర్థమయ్యేదికాదు. కాని కదలక ఓపికతో వింటూండేది. అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించేది. అతడు చెప్పిన రీతిని ఆచరించేది ఆమె. ప్రతి నిత్యము దేవళంలో భగవానుని అర్చనకు కుసుమాలను కోసి సేకరించేది. గంగా జలాలను తెచ్చి ప్రాంగణ మంతా శుభ్ర పరచేది.

శీతాకాలం గడచి పోయింది. మంద మారుతం మధురంగా, చల్లగా వీస్తున్నది. కాని అప్పుడప్పుడు అనుకోకుండ దక్షిణం నుంచి వెచ్చని వసంతకాలపు వాతం వీస్తున్నది. వెంటనే వాతావరణంలో వెచ్చదనం వచ్చింది. కోయిలలు గళా లెత్తినయ్. పల్లెలలో సంగీతాలు ప్రతి ధ్వనిస్తున్నయ్. బోయీలు తెప్లవేయడం మాని పరమాత్ముని పదం పాడుకుంటూ పడవలతో ప్రవాహంలో సాగుతూ వున్నారు. ఋతుచక్రం ఆ విధంగా కదలిపోతున్నది.

ఆ సమయంలోనే కుసుమ రావడం, మానేసింది. కొద్దికాలంనుండి దేవాలయ ఘట్టము, సన్యాసిని దర్శించడం మానేసింది.

ఏమి జరిగిందో మాత్రం నాకు వివరంగా తెలియదు. కాని తరువాత కొద్ది దినాలకు ఒకనాటి సాయంత్రం వారిద్దరు నా మెట్టుపైన కలిసారు.

అతని తవదనయైన కుసుమ "స్వామీ! నా కోసం కబురు పంపారా!" అంది.

"అవును. నిన్ను నేనెందుకు చూడకూడదు? భగవానుని ఆరాధించడంలో నీ వింత విముఖత చూపించా వెందుకు" అన్నా డాతడు.

ఆమె మాత్రం మౌనంగా వూరుకున్నది.

"దాచకుండా నీలోపెన వేసికొని వున్న భావాలను నాకు చెప్పు అన్నాడు.

తల కొంచెము పైకెత్తి "నేను పాపిని స్వామీ! అందులకే గోవిందుని పూజకు నేను హాజరు కాలేకపోతున్నాను" అన్నది ఆమె.

"నీ మనసులో పెనుతుఫాను చెలరేగి ఆవేదన పరుస్తున్నదని నాకు తెలుసు కుసుమ్" అన్నాడు సన్యాసి.

(తరువాయి 29 వ పేజీలో)

## ఊసరవెల్లి

(10 వ పేజీ తరువాయి)

ఇప్పుడు ఆ వూరంతా ప్రచారం చేస్తున్నాట్ట నేనూ అదీ కలిసి తన్ని బికారిని చేశామని. తాగి తందనాలాడటానికీ వ్యభిచరించటానికీ పాపం అవసరమయి ఎవడి దగ్గరో అయిదువేలు అప్పు చేశాట్ట అది తీరుస్తావా నిన్ను చంపి నేను చావనా అని కూర్చుంటే కుర్రది బెదిరి రేచ్చక్కా వచ్చింది. ఎలాగూ వొచ్చింది రానే వొచ్చింది. ఆ దౌర్భాగ్యుడి తిక్క అణిగే దాకా ఇక్కడ ఉండి పొమ్మన్నాను." అన్నాడాయన తిరిగి.

"అలాగా ?" ఆయన మేం వొచ్చేసరికి ఎందుకు ధుమ ధుమ లాడు తున్నాడో అర్ధమయింది.

"ఏదో కడుపులో దుగ్ధ తీరకివాగేశాను. ఏమనుకోకు" అన్నాడాయన తిరిగి.

"దానికేముంది లెండి ? అప్తులంటూ వున్నది కష్ట సుఖాలు పంచుకునేందుకేగా ?" అన్నాను మర్యాదగా.

'ఆ మాత్రం సద్బుద్ధి కలవారెందరు ?'

చిరునవ్వు నవ్వి లేచాను. "ఇహ వెళ్తాను. శెలవు" అన్నాను చేతులు జోడించి.

"అలాగే సూర్యాన్ని సాయంత్రమో సారి పంపించు వనుంది''

తలవూపి నాలుగడుగులు వేశాను. శేషయ్యగారి కుమారుడు ప్రహారీ గోడయివతలగా నిలబడి జిల్లేడు మొక్క వంక దీక్షగా చూస్తున్నాడు. నవ్వొచ్చి ఏవిటోయ్ ?'' అన్నాను. వారు నా వంకయినా తిరగకుండా 'ఊసరవెల్లి మాష్టారూ' అన్నాడు.

ఉలిక్కిపడి తమాయించుకుని తెచ్చిపెట్టుకున్న నవ్వుతో "చూడు చూడు" అనేసి వీధిలోకి వొచ్చాను.

—o—

## నీలాటిరేవు

(24 వ పేజీ తరువాయి)

ఆమె మనస్సులోని దుఃఖం అపు రేకపోయింది. పమిట చెంగులో ముఖాన్ని దాచుకొని సన్యాసి పాదాలకడ బావురుమని విలపించింది.

అతడు కొద్దిగా వెనకకుజరిగి "నీమనసులో యేమి ఆవేదన వున్నదో స్పష్టముగా చెప్పు. నేను నీకు శాంతికి మార్గము చూపిస్తాను" అన్నాడు.

గద్గద స్వరంతో. నిశ్చలనమ్మకంతో, మాటలు తడబడుతు ఆమె "మీరు ఆజ్ఞయిస్తే నేను తప్పక చెపుతాను కాని నేను వివరంగా విశదీకరించలేను. స్వామీ ! ఆ తరువాత మీరే ఆలోచించుకోవాలి నేను ఒకరిని నా ఆరాధ్య దేవతగా అలంకరించుకున్నాను; ఆయననే పూజించాను. ఆ భక్తి తత్పరతయే నా హృదయ కుహరాన్ని ఆవరించి ముంచి తేల్చింది. ఒక నాటి రాత్రి సుందర వుద్యానవనంలో నా మనోనాథుడు నా చేతిలో తన చేతినుంచి ప్రేమ వాక్యాలు పలుకుతున్నట్లు కలగన్నాను. ఈ కలంతయు నాకు సుంతయైన వింత గొల్పలేదు. కల మాయమైంది. కాని దాని ప్రభావం మాత్రం నాలో నిలచిపోయింది. మరునాడు నేను చూడగా వున్నచోటనగాక మరొక చోటన వున్నాడు. ఆ స్వప్న జగత్తు నా మనస్సులో మెదలడం మొదలు పెట్టింది. నే నతని నుండి భయంతో దూరంగా పరుగెత్తాను. కాని ఆ చిత్తరువు నన్ను వెంట నంటియే యున్నది. ఆ నాటి నుండి నా మనసున శాంతి అనునది యెరుగను, నా లో అంతా తమస్సు ఆవరించిపోయింది.

ఆమె తన కధను చెపుతూ కన్నీరు తుడుచుకుంటుంటే సన్యాసి తన వామ పాదం బొటనవ్రేలితో నన్ను గట్టిగా నొక్కుతున్నట్లు నే ననుభవించాను

ఆమె చెప్పడం పూర్తికాగానే సన్యాసి "నీ స్వప్నంలో చూచిన దెవరినో నీవు తప్పక చెప్పవలయు" నన్నాడు.

ఆమె రెండు చేతులు మోడ్చి "నావల్ల కాదు" అన్నది.

"నీవు తప్పక అతడెవరో చెప్పితీరవలెన"ని అతడు పట్టు పట్టాడు. చేతులు నలుపుకుంటూ అమాయకంగా ఆమె "తప్పదా" అన్నది.

"తప్పదు" అన్నాడాతడు.

ఆమె "నీవే స్వామీ !" అని నాకర్కశ శిలా ఫలకంపై తలనుంచి వెక్కి వెక్కి యేడ్వడం ప్రారంభించింది.

ఆమె తప్పరిల్లి కూర్చున్న తరువాత సన్యాసి నెమ్మదిగా "నేను యీ ప్రదేశాన్ని యీ రాత్రి వీడుతున్నాను. నీవు నన్ను మరల చూడబోవేమో. నేను ఈ ప్రపంచమునకు సంబంధించిన వానిని కాదని 'సన్యాసి' నన్నది మాత్రము గుర్తుంచుకో నన్ను మాత్రం మరచిపో అన్నాడు.

''అట్లే స్వామీ !'' కుసుమ అధో స్వరంతో సమాధాన మిచ్చింది.

'నేను సెలవు తీసుకుంటాను' అన్నాడు సన్యాసి.

మారుమాటాడక కుసుమ అతనికి నమస్కరించి పాద రజోరేణువులను శిరసున దాల్చింది అతడక్కడ నుండి వెళ్ళిపోయాడు,

చంద్రుడుకూడ పశ్చిమాద్రికి తరలిపోతున్నాడు. రాత్రి అంధకారావతమయింద ఒక్క అల ముందుకు నెట్టుకొచ్చినట్లునిపించినది నాకు. ఆకాశంలోని నక్షత్రాలను పారద్రోలుతున్నదా అన్నట్లు చీకటిలో ఒక గాలి తరంగం చెలరేగి లేచింది

(రవీంద్రుని ''దిరివర్‌స్టేర్స్ అను కృతికి స్వేచ్ఛాను కృతి)

చుక్కాని

ఆంధ్రుల అభిమాన పత్రిక.

నేడే చందా దారులుగా జేరండి.

సాలు చందా రు. 4-50 మాత్రమే.